విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 16 నవంబరు 2025 8 పేజీలు

సీజేఐకి సాదర వీడ్కోలు

విశాలాంధ్ర-రేణిగుంట: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో సాదర వీడ్కోలు లభించింది. తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఏర్పేడు మండలంలో ప్రసిద్ధిగాంచిన మాధవ మాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ ప్రాశస్త్యాన్ని వివరించి శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపకను అందజేశారు. వీడ్కోలు పలికిన వారిలో హైకోర్టు రిజిస్ట్రార్ పార్థసారథి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్టిక్ జడ్జి అరుణ సారిక, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

భారత క్రికెటర్ శ్రీచరణికి

టీటీడీ చైర్మన్ అభినందనలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఇటీవల జరిగిన మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత్ జట్టు ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర వహించిన కడప జిల్లాకు చెందిన భారత మహిళా క్రికెటర్ శ్రీ చరణిని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు అభినందించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం శ్రీ చరణి శనివారం తిరుమ లలోని క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆమెను శాలువతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.శ్రీవారి ఆశీస్సులతో భవిష్యత్తు లో క్రికెట్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా చైర్మన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కూడా పాల్గొని శ్రీచరణికి అభినందనలు తెలిపారు.

కళత్తూరు దళిత గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి..

రూ.25 లక్షల నష్టపరిహారం తక్షణం అందించాలి

రాష్ట్ర ప్రభుత్వానికి అఖిలపక్షం డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: బి.వి. పురం మండలం, కళత్తూరు దళిత గ్రామం ఓళ్ళూరురాయలచెరువుకు గండి బడి సర్వస్వం కోల్పోయి పది రోజులు కావస్తున్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకొని నష్టపోయిన ప్రతి ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం కింద తక్షణం చెల్లించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్: వెంకటేశ్వర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి. అంజయ్య ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాంభూపాల్ రెడ్డి ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయ చంద్ర ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటాద్రి, సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి వేణుగోపాల్, ఆంధ్ర ప్రదేశ్ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, బహుజన సమాజ్ పార్టీ శ్రీకాళహస్తి డివిజన్ నాయకులు పరుశురాముడు, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ ,ఆర్పిఐ జిల్లా కార్యదర్శి ఏ.సుబ్రహ్మణ్యం ఏఐటిసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ

2లో

తిరుమలలో మరింత ఆకర్షణీయంగా సూచిక బోర్డుల ఏర్పాటు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం, వివిధ ప్రాంతాలను భక్తులు సులువుగా గుర్తించేలా సూచిక బోర్డులను మరింత ఆకర్షిణీయంగా తీర్చిదిద్దాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులు వివిధ ప్రాంతాలకు సకాలంలో చేరుకునేలా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు. తిరుమలలో ఘన వ్యర్థ పదార్థాలను వేగంగా తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా టిటిడి ఆలయాలలో ఉత్సవాల సమయాలలో ఆలయాల సుందరీకరణలో భాగంగా గార్డెన్ విభాగం, ఎలక్ట్రికల్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలన్నారు.

2లో

తిరుమలలో ఉచిత బస్సుల సంఖ్య పెంపు

పలు రాష్ట్రాలలో శ్రీవారి ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

విశాఖ సదస్సులో శ్రీసిటీకి భారీ పెట్టుబడులు

- ముఖ్యమంత్రిచే 5 పరిశ్రమల ప్రారంభం, 12 కొత్త కంపెనీలకు ఎంఓయులు

విశాలాంధ్ర- సత్యవేడు/ వరదయ్యపాళ్యెం: విశాఖ భాగస్వామ్య సదస్సు-2025 రెండో రోజు శ్రీసిటీ భారీ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్‌గా అయిదు కొత్త పరిశ్రమలను ప్రారంభించారు.12 కొత్త కంపెనీలకు అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. డైకిన్, ప్రోటీరియల్ (మెట్‌గ్లాస్) మరియు శ్రీసిటీ ఫేజ్ - 2 విస్తర ణకు సంబంధించిన ప్రభుత్వ జీవోలను సంబంధిత

2లో

రూ.25 లక్షల నష్టపరిహారం తక్షణం అందించాలి

(మొదటి పేజీ తరువాయి) తదితరులు పాల్గొని మాట్లాడుతూ శాశ్వత పరిష్కారంలో భాగంగా కళత్తూరు గ్రామ దళిత కుటుంబానికి 5 ఎకరాల భూమి ,శాశ్వత గృహ నిర్మాణం, కుటుంబంలో చదువుకున్న యువకులకు ప్రభుత్వ ఉద్యోగం, విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్ అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్టిఫికెట్స్ భూములు సంబంధించిన రికార్డులు రికార్డ్స్ అన్నీ కూడా నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం జరిగింది. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని యధా ప్రకారం పోగొట్టుకున్న రికార్డ్స్ అన్ని అందించాలని డిమాండ్ చేయడం జరిగింది.దళితులు ఆదివాసి కుటుంబాలకు చెందిన వారికి ఎలాంటి విపత్తు జరిగిన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది,షెడ్యూల్ కులాలు షెడ్యూల్ జాతుల అత్యాచార నిరోధక చట్టం" చట్టంలో పొందుపరిచిన విధంగా పై తెలిపినట్లు శాశ్వత పరిష్కారం చూపెట్టవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు గుర్తు చేశారు.

విశాఖ సదస్సులో శ్రీసిటీకి భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి) సంస్థల సీనియర్ ప్రతినిధులకు సీఎం అందజేశారు .మొత్తంగా రూ.31,450 కోట్ల పెట్టుబడులు,1.1 లక్షలకుపైగా (ప్రత్యక్షంగా 70,600, పరోక్షంగా 39,400) ఉద్యోగాల సృష్టికి అవకాశాలు లభించాయి. పరిశ్రమల మంత్రి టి.జి.భరత్, ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పరిశ్రమల కార్యదర్శి డాక్టర్ ఎన్.యువ రాజ్, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీసిటీని "ఉత్తమ పారిశ్రామిక నమూనా"అని అభివర్ణించిన ముఖ్యమంత్రి, భారతదేశంలోని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటిగా ప్రశంసించారు. సిఎం మాట్లాడుతూ ఒక విజయవంతమైన పారిశ్రామిక కేంద్రం గురించి తెలుసుకోవడానికి శ్రీసిటీ ఉత్తమ ఉదాహరణ.రెండు దశాబ్దాల కంటే తక్కువ సమ యంలో ఈ అద్భుతమైన పర్యావరణ వ్యవస్థ రూపుదిద్దుకుంది" అని అన్నారు.క్యాడ్ బరీ,కెల్లాగ్స్, ఎల్జి వంటి గ్లోబల్ భారీ సంస్థలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయన్న ఆయన,నేడు పలు పరిశ్రమల ప్రారంభం, ఎంఓయులను హైలైట్ చేశారు.శ్రీసిటీ తన ప్రపంచ పాదముద్రను మరింత విస్తరించాలని సూచిస్తూ ప్రస్తుతం శ్రీసిటీలోని 31 దేశాల కంపెనీల సంఖ్య 50 దేశాలు, 500 కంపెనీలు,1.5 లక్షల ఉద్యోగాల టార్గెట్ దిశగా కృషి చేయాలని శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అదనంగా 2,500 ఎకరాలను మంజూరు చేసిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రపంచ కనెక్టివిటీని మెరుగుపరచడానికి త్వరలో శ్రీసిటీ సమీపంలో ఎయిర్‌స్ట్రిప్ నిర్మిస్తామన్నారు.నెట్ - జీరో పునరుత్పాదక శక్తి,నీటి నిర్వహణతో భవిష్యత్ సిద్ధ పరిశ్రమ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీ పురోగతిని ప్రశంసిస్తూ డాక్టర్ సన్నారెడ్డి అంకితభావంతో కూడిన నాయకత్వాన్ని అభినందించారు.ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ సన్నారెడ్డి శ్రీసిటీ ప్రగతి సంబరాలలో సిఎం గారు పాల్గొన్న ఏడాది వ్యవధిలోనే మళ్ళీ ఇన్ని ప్రారంభాలు ఒప్పందాలు, ప్రభుత్వ జీఓలు చోటుచేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సిఎం చంద్రబాబునాయుడు సమర్ధ నాయకత్వం యువమంత్రులు లోకేష్ భరత్ ప్రోత్సాహం ఇతర అధికారుల సహకారం వలనే ఇది సాధ్యమైంది అన్నారు.రాబోయే రెండేళ్లలో శ్రీసిటీని 50 దేశాలకు నిలయంగా మార్చాలనే సిఎం లక్ష్యాన్ని సాధిస్తామని హామీ ఇచ్చారు.కాగా ఈ కార్యక్రమం ఒక ప్రధాన మైలురాయిగా శ్రీసిటీ స్థానాన్ని ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మరింత సుస్థిరం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ తయారీ శక్తి కేంద్రంగా మార్చడానికి దోహదపడుతుంది.

పాకాల విద్యుత్ శాఖ డిఇగా పి.వెంకటరమణ



విశాలాంధ్ర-పాకాల: విద్యుత్ శాఖ డి.ఈ.ఈగా పి.వెంకటరమణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు, రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకువస్తే,తెలిసిన తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. పాకాల టౌన్, రూరల్ ఏఈలు హరిప్రసాద్ రెడ్డి, ప్రశాంత్ మరియు విద్యుత్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఆకర్షణీయంగా సూచిక బోర్డుల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి) ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళా బృందాలు శ్రీవారి భక్తులను ఆకట్టుకునేలా కళాప్రదర్శనలు ఇచ్చిన నేపథ్యంలో కళా బృందాలను అభినందిస్తూ ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఉత్తరాలు రాయాలని, సంబంధిత కళాబృందాల ఫోటోలను పంపాలని సూచించారు. అదేవిధంగా, అప్పలయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులువుగా గుర్తించి వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి ఉద్యోగులు నివాసం ఉండే వినాయక నగర్ క్వార్టర్స్ లలో పెయింటిగ్స్, క్లీనింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి భూముల మాస్టర్ డేటాబేస్ ను ఏర్పాటు చేయాలని, కల్యాణ మండపాల నిర్వహణపై నివేదిక తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ఏరియాలలో ఆలయాల నిర్మాణాల కోసం భూసేకరణకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఉత్తరాలు రాయాలని సూచించారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో ఆలయాల నిర్మాణాలకు సంబంధించి సదరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో ఉత్తర ప్రత్యుత్తరాలను వేగవంతం చేయాలన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి శ్రీవారి మెట్టుకు భక్తుల వెళ్లేందుకు ప్రైవేట్ వాహనదారులు భక్తుల నుండి అధిక ధరలు వసూళ్ల చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై చర్యలు చేపట్టాలని విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. ఒంటిమిట్ట, అమరావతి, తిరువానూరు ఆలయాల మాస్టర్ ప్లాన్ లపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఆలయాలలో లైటింగ్, గ్రిల్స్, తదితర అంశాలపై ఆర్కిటెక్ అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, ఎఫ్ఎ అండ్ సిఏవో ఓ. బాలాజీ, ఐటీ జీఎం డి. ఫణికుమార్ నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్త పార్థివదేహానికి నివాళి అర్పించిన పూతలపట్టు శాసనసభ్యులు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం, బంగారుపాళ్యం మండలం దండువారిపల్లి గ్రామానికి చెందిన మోహన్ రాజు అనే కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మరణించగ వారి పార్థివ దేహాన్ని సందించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పిన పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్ ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్ పి ధరణి ప్రసాద్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డా.రామనారాయణ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రమీలాదేవిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైద్య, ఆరోగ్య, నర్సింగ్, సానిటరీ, సెక్యూరిటీ విభాగాల సిబ్బందికి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, ప్రభుత్వం సూచించిన 10 ప్రధాన ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. ప్రమీలాదేవి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నాణ్యమైన త్రాగునీరు ఆరోగ్యానికి మూలస్తంభాలు అని పేర్కొన్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తరచుగా తీసుకోవడం, డీప్ ఫ్రై ఆహారం తగ్గించడం, రోజుకు 7,000 -10,000 అడుగులు నడక, 7 -9 గంటల నిద్ర, ధ్యానం, ఒత్తిడి నియంత్రణ తప్పనిసరి ఆరోగ్య అలవాట్లని చెప్పారు. అలాగే సంవత్సరానికి ఒకసారి రక్తపోటు, మధుమేహం, లిపిడ్లు, కిడ్నీ, లివర్, థైరాయిడ్, విటమిన్ డి వంటి పరీక్షలు చేయించుకోవడం, వయస్సును బట్టి క్యాన్సర్ స్క్రీనింగ్ అవసరమని సూచించారు.డా. రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్యమే మహాభాగ్యమని ఉటంకిస్తూ శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, క్రమపద్ధతిలో నిద్ర, పరిశుభ్రమైన ఆహారం, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు ఆయుష్షు పెంపుకు దోహదం చేస్తాయని తెలిపారు. ఆహారం వండే ముందు, తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మరుగుదొడ్లు వాడిన తర్వాత పరిశుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి సులభ అలవాట్లు ఆరోగ్య రక్షణలో కీలకమని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ఠాగూర్, డా.శ్రీనివాసులు, డా.శ్రీకర్‌తో పాటు నర్సింగ్ స్టాఫ్, సానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు - దుంగలను రవాణా చేస్తున్న కారు సీజ్



విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 9ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. రవాణాకు ఉపయోగించిన కారును సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ టీ.విష్ణువర్ధన్ కుమార్ టీమ్ శుక్రవారం నుంచి శ్రీవారిమెట్టు పరిసరాల్లో కూంబింగ్ చేపట్టింది. శనివారం తెల్లవారుజామున చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ మార్గంలో వేగంగా వస్తున్న ఒక కారు పోలీసులను చూసి, కొద్దిదూరంలోనే ఆగింది, పోలీసులు కారును సమీపించే లోపు కొందరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని వెంబడించి, ఇద్దరిని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడులోని కృష్ణగిరి, ధర్మపురి జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. కారులో తనిఖీ చేయగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. దుంగలతో సహా, ఇద్దరు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారిని డీఎస్పీ వీ.శ్రీనివాస్ రెడ్డి, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యతోనే సంపద సాధ్యం

- అపోలో వర్సిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర- చిత్తూరు : అపోలో యూనివర్సిటీలోని క్విజ్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ప్రసంగిస్తూ "విద్యతోనే సంపద సాధ్యం. నాణ్యమైన విద్య దేశ అభివృద్ధికి పునాది. మౌలానా ఆజాద్ దూరదృష్టి భారత విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసింది. ఆయన విద్యాశాఖ మంత్రి అయినప్పుడు దేశంలో కేవలం 20 యూనివర్సిటీలు మాత్రమే ఉండగా, నేడు ఆ సంఖ్య 1500 దాటింది. అమెరికాలో 80శాతం మంది విద్యార్థులు యూనివర్సిటీలకు చేరుతుండగా, మన దేశంలో ఇది ఇంకా 30శాతమే. అందరికీ ఉన్నత విద్య అందుబాటులోకి రావడానికి అవకాశాలు మరింత విస్తరించాలి" అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జాతీయ విద్యా దినోత్సవ క్విజ్ పోటీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి డాక్టర్ హెచ్. వినోద్ భట్ బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, గిరిజనుల హక్కులు, వీరత్వం, దేశభక్తిని గుర్తుచేశారు. "ఎన్ఎంబిసి సహకారంతో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 90 మంది గిరిజన విద్యార్థులు అపోలో యూనివర్సిటీలో చదువుతున్నారు. వారికి గౌరవప్రదమైన వసతి, ఉత్తమ విద్యా వాతావరణం అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, డీన్ డా. రామయ్య ఇటుమల్ల, స్టూడెంట్స్ ఎఫైర్స్ కోఆర్డినేటర్ డా. షానీ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ఆన్వేష పాల్, రాకేష్ కుమార్ యాదవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక శాతం జబ్బులు అపరిశుభ్రత వల్లే

విశాలాంధ్ర - పుత్తూరు : సమాజంలో అధికశాతం జబ్బులు కేవలం వ్యక్తిగత మరియు పరిసరాల అపరిశుభ్రత వల్లే వస్తాయని డాక్టర్ పి.రవిరాజు అన్నారు. ప్రతినెలా మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత అనే అంశం పైన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ పి. రవిరాజు మాట్లాడుతూ మనం పరిశుభ్రంగా ఉండడంతోపాటు ప్రజాస్థలాలను శుభ్రంగా ఉంచడం వల్ల రోగాలు వ్యాప్తిని అరికట్టవచ్చని, అలాగే ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం, కాలుష్యం తగ్గించడం మొదలైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా తల వెంట్రుకలను కత్తిరించుకొని, చేతి మరియు కాలిగోళ్లను శుభ్రంగా కత్తిరించుకోవాలని రోజుకు రెండు సార్లు స్నానం చేసి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు. అనంతరం చేతులను శుభ్రం చేసే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, కన్వీనర్ డాక్టర్ వెంకటకృష్ణయ్య, డాక్టర్ వి. సుజన, ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీనివాసులు, బాబురావు, మరియు డాక్టర్ వసంత్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ గాయత్రి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ పి వరలక్ష్మి తదితర అధ్యాపకులు, మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అన్నా గౌరీ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

శుకబ్రహ్మాశ్రమం మామిడి తోటపై పందుల దాడి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: స్వర్ణముఖి నది ఒడ్డున వెలసియున్న శుక బ్రహ్మాశ్రమం మామిడి తోటలు, పంట పొలాలపై పందులు వందల సంఖ్యలో దాడి చేస్తున్నాయని ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మామిడి చెట్లు మొదలల్లో లోడడం వల్ల వందలాది మొక్కలు చనిపోతున్నాయని వాపోతున్నారు. అలాగే పంటను నాశనం చేస్తున్నాయన్నారు. ఈ పందులు ఎవరి అని కూడా తెలి యడం లేదని... విచ్చలవిడిగా వదిలేస్తున్నారని తెలిపారు. రాత్రి సమయంలో మనుషులు పెట్టి తరిమినా... పందులు వారిపై తిరగబడుతున్నాయన్నారు. ఆశ్రమ తోటలకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతోందన్నారు. దీనిపై సంబధిత మున్సిపల్ అధికారులు స్పందించి పందులను దూరంగా పంపే విధంగా చూడాలని వారు కోరారు. అలాగే ఆశ్రమ పొలం కట్ట వద్ద లోతుగా ఇసుకను తవ్వేస్తున్నారని... అలా చేయడం పొలం గట్టు కోతకు గురి అవుతోందన్నారు. ఇసుకు వారిని ఇక్కడ తవ్వొద్ద అని చెప్పినా... ఇది ప్రభుత్వం పనికి అని చెబుతున్నారని, పొలం గట్లు తవ్వడం ఎంత వరకు సమంజసం అని ఆశ్రమం నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రసాయన ఎరువులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి : ఏవో

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని చిత్తపార, పంచాయతీల పరిధిలో రైతులకు ఈరోజు ప్రభుత్వం నిర్ణయించిన యూరియా ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎం. సంగీత పాల్గొని రైతులకు బస్తాలను అందజేశారు. రైతులు తమ నేల పాస్బుక్, ఆధార్ కార్డు ప్రతులను సమర్పించిన అనంతరం యూరియా బస్తాలను పొందారు. ఈ సందర్భంగా ఏవో సంగీత మాట్లాడుతూ రసాయన ఎరువులను రైతులు సక్రమంగా, అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని సూచించారు. మార్కెట్లో కృత్రిమ ఎరువుల అమ్మకాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖను సమాచారం అందించాలని రైతులకు సూచించారు.

చిరుత దాడిలో ఆవు మృతి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం, తవణంపల్లి మండలం యంగనపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం చిరుత దాడి చేసిన ఘటనలో ఆవు మృతి చెందినది .సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చుట్టుపక్కల పరిశీలించారు. చిరుత తౌలంబండే తవనంపల్లి ఐరాల మండలాల్లో గత 20 రోజులుగా పరిసరాల గ్రామాల సరిహద్దులలో పొలాల వద్ద అడవి ప్రక్కన ఉన్న గ్రామాల్లో చుట్టుపక్కల పులి సంచరిస్తూ తిరుగుతున్నదని ఫారెస్ట్ అధికారులు తెలిపారు .ఇది చిరుత పులి దాడి చేసి ఆవు మృతి చెందిన దిఅని చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులను ప్రజలను రైతులను అప్రమతముగా ఉండాలని ఉండాలని పగులు రాత్రి ఒంటరిగా పొలాల వద్దకు పశువులు ,మేకలు ,గొర్రెలు, మేపురైతుల ఒంటరిగా పొలాలు వద్దకు పోవద్దనిఫారెస్ట్ అధికారులు అడవి పరిసరప్రాంతాల్లో నికి పోవద్దని అధికారులు హెచ్చరించారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి. శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయం పరిసరాలను శుభ్రపరచుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరియు సిబ్బంది పర్యావరణ పరిశుభ్రత ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. గ్రామాలు మరింత అందంగా, ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

ముక్కంటి భక్తులను మోసం చేస్తే కఠిన చర్యలు

సెల్ ఫోన్ కౌంటర్లలో నిర్ణయించిన రుసుం మాత్రమే వసూలు చేయాలి

-ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులను మోసం చేసే కఠిన చర్యలు తప్పవని... సెల్ ఫోన్ కౌంటర్లలో ఆలయం నిర్ణయించిన రుసుం మాత్రమే వసూలు చేయాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ ఆదేశించారు. సెల్ ఫోన్ కౌంటర్లలో భక్తుల నుంచి అధిక రుసుం వసూలు చేస్తున్నారని పత్రికల్లో కథనాలు వెలువడిన నేపథ్యంలో మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధిక రుసుములు వసూలు చేస్తున్నట్లు ఆయన పరిశీలనలో తేలింది. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ... "శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. అధిక రుసుములు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు" అన్నారు. ఆలయ పరిసరాల్లో పారదర్శకత, భక్తుల భద్రత, సౌకర్యం, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు మునుపు ఆయన అన్నప్రసాద క్యాంటీన్, భద్రత సిబ్బంది విధులు, క్యూ లైన్ వ్యవస్థతో పాటు ఫోన్ - బ్యాగ్ భద్రపరచే కౌంటర్లు వంటి కీలక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఇక ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను చైర్మన్ తనిఖీ చేశారు. భద్రత, క్రమశిక్షణ, క్యూ లైన్ నియంత్రణ, దళారులను అరికట్టడంలో ఈ నిఘా కేంద్రాల పాత్రను సమీక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.

రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కి శ్రీ గాయత్రి విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విద్యార్థులు గురు తేజ మోక్షిత్ రావు అండర్ 14 , అండర్ 17 క్యాటగిరిలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ నందు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి నవంబర్ 22వ తారీకు చంద్రగిరి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కి ఎంపిక కావడంతో విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. స్టేట్ హాకీ టోర్నమెంట్ లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ళు పంపిణీ చేసిన ఎంఎల్ఏ పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలంలో పెరటి కోళ్ళు పై అవగాహన సదస్సు జరిగింది. మహిళా సంఘాల సభ్యులకు శనివారం ఎంఎల్ఏ పులి వర్తి నాని పెరటి కోళ్ళు పంపిణీ చేశారు. చంద్రగిరి మండలానికి 34యూనిట్లు మంజూరు కాగా చంద్రగిరి పట్టణంలోని వెలుగు ఆఫీసు కార్యాలయం వద్ద పెరటి కోళ్ళు మహిళ సంఘాల సభ్యులకు ఆయన పంపిణీ చేసారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్ లో 8పెట్టలు, 3 పుంజులను మొత్తం 11 కోళ్లు చొప్పున ఉంటాయి. ఒక్కొక్క యూనిట్ ఖరీదు 3100/-చెల్లించి, అందరూ వినియోగించుకోవాలని నాని సూచించారు. భవిష్యత్ లో సబ్సిడీ ద్వారా పశువైద్యాదికారులు మరియు వెలుగు సిబ్బంది కలిసి వెయ్యి మందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుంది నాని తెలిపారు. స్థానిక మహిళల సంఘాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యని మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎంఎల్ఏ నాని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయి అధికారులు, ఏపీఎం ద్వారా పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తలవంచుకొని చదివితే తల ఎత్తుకొని బ్రతుకవచ్చు

విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వి.కోట ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకులు రమేష్ బాబు పాల్గొన్నారు ఆయన పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తకాలను తలదించుకుని చదివితే, తల ఎత్తుకొని బ్రతికేలా చేస్తాయన్నారు. గ్రంథాలయాలలో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే అలవాటు చేసుకోవాలని కోరారు. బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు టీ మంజుల ప్రసంగిస్తూ గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు,నీతి కథలు పిల్లలకు సంబంధించిన పాటలు గేయాలు మహాభారతము రామాయణము నవలలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, లాంటివి అందరికీ ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయాలలో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయాధికారి వహాబ్, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుందరగిరి అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతేపల్లి లో వెలసిన శ్రీ సుందర గిరి అయ్యప్పస్వామిని ఎంఎల్ఏ పులివర్తినాని దర్శించుకొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి అర్చకులు, ఆలయ చైర్మన్, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సుంద౯రగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. సుందరగిరి అయ్యప్ప స్వా మి దర్శనం అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని ని ఆల య చైర్మన్ లెక్కల పురుషోత్తం నాయుడు శాలువాతో సత్క రించి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కూటమిప్రభుత్వంనాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలి :ఎంపీడీవో

విశాలాంధ్ర- కార్వేటినగరం : మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ఎంపీడీవో టీ చంద్రమౌళి అన్నారు. శనివారం కారుపెట్టి నగరం ఎంపీడీవో కార్యాలయం నందు సర్పం చులు, ఉప సర్పంచులు, పంచా యతీ గ్రామ కార్యదర్శిలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. చిన్న చిన్న గుంతలు ఉన్నచోట నీళ్లు నిలవ లేకుండా చూడాల న్నారు. అలాంటి చోట దోమలు పెరిగే అవకాశం ఉంటుందని ఆ గొంతును పూర్తి వేయా ల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి వాటిని పెంచా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొని పరిస రాలను శుభ్రం చేశారు, అదేవిధంగా మండల తాసిల్దార్ కార్యాలయం తాసిల్దారు నాగ రాజు ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్ లు, సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, ఎంఈఓ విజయ్ కుమార్, సర్పంచ్ ధనంజయవర్మ, ఏకాంబరం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజలు తమ తమప రిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి వీధులను శుభ్రంచేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్ర బాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపడుతున్నారన్నారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. ప్రజలు వారి వారి గ్రామాలను, ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంయాదవ్, శంకర్‌రెడ్డి, నారాయణశెట్టి, వెంకటేష్, ధనంజయులు, హరి, సంఘమిత్రలు మునెమ్మ, భాస్కరమ్మ, డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు, ధనమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటకలో బైరెడ్డిపల్లి వాసి మృతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ ఆకుల కొత్తూరు గ్రామంలో నివసిస్తున్న టీ మునియప్ప కుమారుడు టి సుబ్రహ్మణ్యం(35) కర్ణాటక రాష్ట్రం చింతామణి దగ్గర పౌల్ట్రీ ఫారం లో ఇన్చార్జిగా పనిచేస్తున్నాడు. నిన్నటి దినం శుక్రవారం సొంత గ్రామం నుండి తిరిగి పనికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా శ్రీనివాసపురం మండలం హరికేరి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. రాత్రి కావడం మూలాన ఇతని మరణాన్ని తెలుసుకోవడం ఆలస్యమైనట్లు అక్కడివారు తెలియజేస్తున్నారు. కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇతని మరణం వలన వారి స్వగ్రామం శోకసంద్రంలో మునిగింది.

ఎంపీ మిథున్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన జనసైనికులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా నందు నియోజకవర్గ జనసేన నాయకులు కోలా సోమశేఖర్ నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రెటరీ చైతన్య రాయల్ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణి శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన జాతీయ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జిల్లాలోని పలమనేరు నియోజకవర్గంలో కుంకి ఏను గుల సందర్శనలో భాగంగా రావడం జరిగింద న్నారు. ఆయన తిరిగి ప్రయా ణంలో పుంగనూరు నియోజకవర్గం లోని మంగళంపేట అడవి ప్రాంతంలో ఏరి యల్ సర్వే నిర్వహిస్తూ అడివి ప్రాంతంలో మాజీ మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి నిర్మించుకున్న విలా స భవనాన్ని అటవీ ఆక్రమణ ప్రాంతాన్ని వీడియో రూపంలో చిత్రీకరించి పోస్ట్ చేయడం జరిగిం దన్నారు. ఆక్రమణపై పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి వారి కుమా రుడు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తమకున్న రికార్డులను ప్రజలకు చూపించి సమాధానం చెప్పుకోవాల్సింది పోయి మా నాయకుడిపై విమ ర్శలు చేయడం జరిగిందన్నారు మిథున్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తూ మంగళంపేటలో 75 ఎకరాలు గాను 35 ఎకరాల భూమిని ఆక్రమించుకున్న పెద్దిరెడ్డి కుటుంబం బహిరంగ క్షమాపణ ప్రజలకు చెప్పాలి అంతేగాని వారి కుటుంబం పైన వ్యక్తిగత కక్షతో ఆరోపణలు చేస్తున్నారని మా నాయకులను విమర్శిసు న్నారు అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తుంది ఈ 18 నెలల్లో మేము పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షపూరితంగ వ్యవహరించాలని ఉంటే వారి కుటుంబ సభ్యులు ఎప్పుడో జైలుకు వెళ్లాల్సి వచ్చేదన్నారు ఇకనైనా వాస్తవాలు ప్రజలకు చెబితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బాగుంటుందనిసూచన చేయడం జరిగింది ముఖ్యంగా ఈ మీడియా సమావేశం నిర్వహించడానికి కారణం జనసేన పార్టీకి సంబంధించిన రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మదనపల్లికి రావడం జరిగిందని ఆయన ఆదేశాల మేరకు నియోజవర్గంలో జనవాణి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహిస్తామన్నారు జనవాణి కార్యక్రమానికి సంబంధించి త్వరలోనే ఏ గ్రామాల్లో సందర్శిస్తామని తెలియజేయడం జరుగుతుందని వారు అన్నారు అనంతరం రాష్ట్ర మొదలియార్ డైరెక్టర్గా ఎన్నికైన మనీని ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా భారీ వర్షాలతో సోమల మండలంలో రోడ్డు కొట్టుకొని పోవడంతో ఈ రోడ్డును జనసేన సోమల మండల అధ్యక్షుడు పార్టీ నాయకులతో కలిసి ఈ రోడ్డును వేసి సుమారు 60 గ్రామాలకు రాకపోకలు చేయడంతో వారిని కూడా ఘనంగా అభినందిస్తున్నామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ రాయల్ కుమార్ పాముల హరి సుబ్బు శ్రీరాములు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అపోలో యూనివర్శిటీలో "ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్"

విశాలాంధ్ర - చిత్తూరు : పర్యావరణ పరిరక్షణకు, క్యాంపస్‌లో పచ్చదనం పెంపొందించేందుకు ది అపోలో యూనివర్శిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఈకో క్లబ్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించాయి. యూనివర్శిటీ క్యాంపస్‌లోని వివిధ బ్లాక్ ఆవరణంలోని గ్రీన్ జోన్‌లో పెద్ద సంఖ్యలో రోజా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మొక్కలు నాటుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన వీసీ వినోద్ భట్ "ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలి. చెట్లు నాటడం మాత్రమే కాదు, వాటిని పెంచడమే అసలైన బాధ్యత. పచ్చదనం పెరగడం వల్ల క్యాంపస్‌లో ఆహ్లాదకర వాతావరణం, ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పడతాయి" అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ఒక రోజు కార్యక్రమం కాకుండా, నిరంతర ప్రయత్నం కావాలని, అందులో విద్యార్థులే కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్. హేమాద్రి రెడ్డి, గాయత్రి, స్టూడెంట్స్ ఎఫైర్ కోఆర్డినేటర్ డాక్టర్ షానీ, ఈకో క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, నాన్-టిచింగ్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్

7 లక్షల రూపాయలు చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - చంద్రగిరి: అంతర్ జిల్లా దొంగల ముఠాను చంద్రగిరి పోలీసులు శనివారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఏడు లక్షల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి బి.ప్రసాద్ తెలిపారు. డీఎస్పీ ప్రసాద్ శనివారం చంద్రగిరి పోలీసు స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశానుసారం డి.ఎస్.పి బి.ప్రసాద్ పర్యవేక్షణలో చంద్రగిరి సిఐ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐలు ఇ.రవీంద్ర, వై.అనిత, ఆర్.మురళి, డబ్ల్యుపిఎస్ఐ ఎన్. నాగ మంజుల సిబ్బందితో ఇంటికి కన్నం వేసే నేరస్తులపై నిఘా ఉంచటానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేయడమైనదిని డిఎస్పీ తెలిపారు. చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను శనివారం పీలేరు-తిరుపతి రాధారి కెఎంఎం కళాశాల సమీపంలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీయస్పీ ప్రసాద్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7 లక్షల విలువ గల బంగారం, వెండి నగలు, బైక్‌తో పాటు ఇతర చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు అయిన దొంగలు ధర్మవరంకు చెందిన సమ్మే రామాంజనేయులు (25), తిరుపతికి చెందిన సత్యసారథి (29), చాట్ల నరేంద్ర (26) కలిసి తిరుపతి రూరల్, చంద్రగిరి పరిధుల్లో చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. మొత్తం 8 కేసుల్లో వీరిని నేరస్తులుగా పోలీసులు గుర్తించారు. ప్రత్యేక నిఘా వేసి ఈ ముఠాను పట్టుకున్నట్లు డీయస్పీ తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి 50 గ్రాముల బంగారం, 1100 గ్రాముల వెండి నగలు, ఒక బైక్‌ను రికవరీ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చంద్రగిరిడీఎస్పీ ప్రసాద్ తెలిపారు. వీరిలో రామాంజనేయులు గతంలో అనంతపురం సత్యసాయి చిత్తూరు అన్నమయ్య ప్రకాశం జిల్లాలో ఇంటికి కన్నం వేసే నేరాలు చేసి జైలుకు పోయి వచ్చినట్లు విచారణలో తేలిందన్నారు. చాకచక్యంగా నేరస్తులను పట్టుకొని సొత్తు స్వాధీనంలో ప్రతిభ కనబరిచిన సీఐ ఎం.సురేష్ కుమార్, ఎస్సైలు ఇ.రవీంద్ర, వై.అనిత, ఆర్.మురళీమోహన్, డబ్ల్యుపిఎస్ఐ ఎన్.నాగమంజుల, క్రైమ్ సిబ్బంది పి.మునిరత్నం, టి.పురంధర్, ఆర్.నివాసరావ్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందిస్తూ రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో ఎఎస్ఐ పురుషోత్తమాచారి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజ, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల పై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఎస్‌కేఆర్ గవర్నమెంట్ కాలేజీ నందు శనివారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాదాలు, జాగ్రత్తలు మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు, వైద్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. అనంతరం రిటైర్డ్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదినారాయణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రమాదాల జరక్కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా యువత అధిక స్పీడ్‌తో వెళ్తూ ప్రమాదాలు తెచ్చుకుంటున్నారని, వారు భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాఘవ రెడ్డి, ధనంజయ రెడ్డి, సిద్ధారెడ్డి, సనత్ రెడ్డి, కోదండయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ డా. సింహాద్రి, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులు, పిజికల్ డైరెక్టర్ డా. నారాయణ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేద్దాం.. స్వచ్ఛంధ్ర సాధిద్దాం

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గల్లా గంగాధర్ నాయుడు శనివారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ సిఐ సుబ్బరాయుడు బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు డాక్టర్ ఆయూబ్ ఖాన్ కళాశాల కమిటీ మెంబర్ నాగరాజు రెడ్డి అప్ప రెడ్డి మల్లిక రవికుమార్ రాధాకృష్ణ పాల్గొనడం జరిగింది వీరందరూ విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంతంలో ఉన్న కళాశాల గదులను పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది అనంతరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ అయుబ్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కళాశాలను సొంత ఇల్లు లాగా ఎప్పటికప్పుడు శుభ్రతపరచుకొని పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజా ఆరోగ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉంటేనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు.

గ్రంథాలయం ఒక విజ్ఞాన ఘని

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన వి. సురేష్ బాబు, తహశీల్దార్, తిరుపతి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక అన్నమయ్య సర్కిలో వున్న తిరుపతి గ్రేడ్- 1 గ్రంథాలయం నందు శనివారం గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన వి. సురేష్ బాబు, తహశీల్దార్, పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భముగా వి. సురేష్ బాబు మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి నేస్తం లాంటిది. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానం అని తెలిపారు. గ్రంథాలయం ఒక విజ్ఞాన ఘని లాంటిది. నేటి తరం, నిరుద్యోగ యువతి యువకులు, విద్యార్థిని విద్యార్థులు, విశ్రాంతి ఉద్యోగులు గ్రంధాలయానికి వచ్చి, ఇక్కడ ఉన్న పుస్తకాలను చదివి జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి ప్రతిరోజూ పుస్తకాలు చదివేందుకు తమ సమయం కేటాయించాలని తద్వారా పుస్తక పఠనాన్ని పెంపొందిచుకో వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.శివ శంకర్ రెడ్డి డిప్యూటీ రిజిస్ట్రార్, రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయం, డాక్టర్ పి.గోపాల్ ఇంగ్లీష్ ట్రైనర్, భాష్యం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల చేతిలో దేశ భవిష్యత్తు : ఎంఎల్ఏ నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతిలో ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి బాలికల పాఠశాల, కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాలకు విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి అధికారులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ, విద్యార్థినులను ఆశీర్వదిస్తూ సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ముందుగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు మాట్లాడి, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు మండలంలోని పలు పాఠశాలలోని పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. వెంటనే వాటికి కొన్ని తక్షణ పరిష్కారాలు సూచించారు. మిగిలిన మరికొన్ని సమస్యలను అతి తక్కువ సమయంలో పూర్తి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. విద్యా శాఖలో సమూలంగా మార్పులు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నట్లు గుర్తు చేశారు. నేను పదవుల కంటే మనిషికి ప్రాధాన్యత ఇస్తాను, నేను మీలాంటి సామాన్య వ్యక్తిని, మీకు ఏ సమస్య ఉన్నా నేరుగా నాకు తెలపవచ్చు అని పూర్తి భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులు మరియు విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే స్వచ్ఛందంగా ప్రతిజ్ఞ చేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే నాని అధికారులు, విద్యార్థినులతో కలిసి పాఠశాల ఆవరణంలోని ప్రదేశాన్ని శుభ్రం చేశారు. పర్యావరణ హితంలో భాగంగా, ఎమ్మెల్యే కళాశాల ఆవరణంలో స్వయంగా చెట్టు నాటడం జరిగింది. పాఠశాల ఆవరణంలో పనిచేస్తున్న సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడుతూ.చంద్రగిరి బాలికల కళాశాలను సందర్శించిన సందర్భంగా, పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది, వాచ్‌మెన్‌లతో ఎమ్మెల్యే పులివర్తి నాని పరస్పర సంభాషణ జరిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లంగ్ క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ (ఎస్విఐసిసిఏఆర్) ఆధ్వర్యంలో, ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ (ఐఎస్ఎస్ఎల్సి) 16వ వార్షిక సదస్సు నాల్కాన్ 2025 శనివారం తిరుపతిలోని ఫార్చ్యూన్ సెలెక్ట్ గ్రాండ్ రిడ్జ్‌లో ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా నుండి ప్రముఖ వైద్య నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొని లంగ్ క్యాన్సర్‌పై తాజా పరిస్థితులు, సవాళ్లు, అవసరాలపై కీలక సూచనలు చేశారు. టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ డా. కైలాష్ శర్మ, దేశంలో పెరుగుతున్న లంగ్ క్యాన్సర్ భారాన్ని ప్రస్తావిస్తూ అధునాతన చికిత్సా కేంద్రాల అవసరాన్ని నొక్కిచెప్పారు. ఎస్విఐసిసిఏఆర్ నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌ను అభినందించారు. ఫౌండేషన్ సిఎఫ్ఓ శ్రీ కుమార్ నందుల, టాటా ట్రస్టులు దేశవ్యాప్తంగా సరసమైన క్యాన్సర్ కేర్ అందుబాటుకు చేస్తున్న సేవలను వివరించారు. స్విమ్స్ డైరెక్టర్, చాన్సలర్ డా. ఆర్ వి. కుమార్, లంగ్ క్యాన్సర్ చికిత్స పరిణామాన్ని వివరించి ఎంబిబిఎస్ పాఠ్యాంశంలో లంగ్ క్యాన్సర్ కేర్‌ను చేర్చాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ఐఎస్ఎస్ఎల్సి అధ్యక్షులు డా. దిగంబర్ బెహెరా, లంగ్ క్యాన్సర్‌లో ప్రారంభ దశ స్క్రీనింగ్ అత్యంత కీలకమని, ముందస్తు నిర్ధారణ చికిత్సా ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. దివ్య ఖోస్లా (ఐఎస్ఎస్ఎల్సి), డా.నరేంద్ర హులికల్ (ఐఏఎస్ఓ) తదితరులు పాల్గొన్నారు. నాల్కాన్ 2025 ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. లక్ష్మీ సంధ్యా, సమయానికి స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు, కమ్యూనిటీ స్థాయి విద్య లంగ్ క్యాన్సర్ నియంత్రణలో కీలకమైనవని తెలిపారు. ఆర్గనైజింగ్ చైర్మన్ ప్రశాంత్ పెనుమాడు, సదస్సును విజయవంతం చేయడానికి సహకరించిన ఐఎస్ఎస్ఎల్సి, అధ్యాపకులు, నిపుణులు, ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంతో పాటు లంగ్ క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్, నిర్ధారణ, ఆధునిక చికిత్సా పద్ధతులు అనే అంశంపై శాస్త్రీయ సెషన్ కూడా నిర్వహించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలో దాదాపు 50 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా, ఇందులో తొలి విడతగా 30 విద్యుత్ ట్రాన్స్ఫార్మలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మలకు స్థానిక విద్యుత్ సిబ్బంది స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఈ వాసు దేవయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ద్వార ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్ వినియోగం ఏ మేరకు ఉంటుందో తెలుసుకోవచ్చును అన్నారు. పైగా గృహ అవసరాలకు,వాణిజ్య సముదాయాలకు వినియోగిస్తున్న విద్యుత్తు వాటి తేడాలను తెలుసుకునేందుకు వీలు పడుతుందన్నారు.

కోటి సంతకాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంతో దీనిపై వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో పుంగనూరు పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలకు పిలుపునివ్వడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు అడుగడుగున తరలివచ్చి కోటి సంతకాల్లో భాగంగా సంతకాలు చేయడంతో విశేష స్పందన రావడం జరిగిందన్నారు సుమారు 8600 మంది సంతకాలు చేయడం జరిగిందని నియోజవర్గం మొత్తం ఈ సంతకాల సేకరణ పూర్తికాగానే ఈ ప్రతులను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పేర్కొన్నారు.

మన ఊరు మన బాధ్యత పరిశుభ్రతే మన లక్ష్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మన ఊరు మన బాధ్యత పరిశుభ్రత మన లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. గ్రామీణ స్థాయిలోప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఇళ్లు, పరిసరాలు, వీధులు, బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, కార్యాలయాలు అన్నీ పరిశుభ్రంగా ఉండాలనేది దీని లక్ష్యంగా పనిచేసుకోవాలన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల కావాలని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. బజారు వీధిలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం శుభ్రతపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి , మండల విద్యాశాఖ అధికారులు కె రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం, వెలుగు సమైక్య అధికారి మునేయ్య, గ్రామీణ ఉపాధి ఏపీవో దేవర, డిప్యూటీ ఎంపీడీవో రాజేష్, ప్రధానోపాధ్యాయుడు కె.రమణయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్‌లో రాగి వైరు చోరీ

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలంలోని అంబలపూడి గ్రామానికి చెందిన దుర్గ రత్నమ్మ తోటలో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను శుక్రవారం రాత్రి దుండగులు పగులగొట్టి రాగి వైరును చోరీ చేశారు. ఈ విషయమై రత్నమ్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా బాలు



విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలో దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్ లో పని చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కవి, రచయిత, మిమిక్రీ కళాకారులు కయ్యూరు బాలసుబ్రమణ్యం అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం ప్రకటించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ... సాహిత్య. సాంస్కృతిక పరంగా తను సంస్థకు సేవలు అందిస్తానని వర్ధమాన కవులు, కళాకారులను సంస్థ వేదికగా ప్రోత్సహిస్తానని.. తనకు ఈ అవకాశం ఇచ్చిన సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కు, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణంకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా తొట్టంబేడు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి ఏ.హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఆధ్యాత్మిక గ్రంథాలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, బాలల నీతి కథలు, కవిత్వాలు,నీతి శతకాలు, నవలలు, నాటికలు, పోటీ పరీక్షల పుస్తకాలు ఉంచారు. ఎంఈవో భాస్కర్ రావు పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచే నిలయాలని... విద్య, ఉద్యోగాలకు ఉపకరించే పుస్తకాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి, సమాజ శ్రేయస్సుకు దోహద పడే పుస్తకాలు ఇక్కడ లభిస్తాయని భాస్కరరావు తెలిపారు. గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రంథాలయ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ... తలదించుకుని పుస్తకము చదివితే అవి తలెత్తుకొని బతికేలా చేస్తాయన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ రోజూ ఓక గంట సమయం గ్రంథాలయాలు సందర్శించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో గల శ్రీచైతన్యలో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న ఓరియంటేషన్ విద్యార్థలకు నాసా సంస్థ వారు నిర్వహించిన పరీక్షల్లో 21మంది ఎంపికయ్యారు. వారికి శనివారం వారికి ప్రిన్సిపాల్ రూపాదేవి నాసా తరపున కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాసా వంటి ప్రపంచస్థాయి సంస్థల నుంచిగుర్తింపు పొందేలా మంచి మంచి ప్రాజెక్టులు తయారుచేయాలని అవి వారి ప్రతిభకు నిదర్శనం కావాలన్నారు. నాసా సంస్థ వారు తమ విద్యారుథలకు కిట్లను అందించడం సంతోషకరమన్నారు. ఏజీఎం సురేష్, డీన్ త్రివేణి, ఇన్‌ఛార్జి శ్రీహరి, నాసా ఇన్‌ఛార్జి కవిత పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిరంలో స్త్రీ సప్త శక్తి సంఘం

విశాలాంధ్ర-గూడూరు: శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో శనివారం స్త్రీ సప్తశక్తి సంగం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో స్త్రీ యొక్క గొప్పతనం గురించి అలాగే పర్యావరణ విషయాలు మహిళలకు క్విజ్ పోటీలు, విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహిళలకు సన్మానం చేయడం జరిగింది. సన్మాన గ్రహీతలు డాక్టర్ రోహిణి, ఎస్ రాజ్యలక్ష్మి, సిహెచ్ వరలక్ష్మి, పాల్గొనడం జరిగింది. ముఖ్య వక్తలు లావణ్య, వరలక్ష్మి ముఖ్య వ్యక్తులుగా వ్యవహరించారు. విన్నర్ క్లబ్ మెంబర్స్, మహిళా పేరెంట్స్ మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు వంద మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన పై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగులకు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగులను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగం పై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన పై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగాస్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్ నందు అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ వాసుదేవన్, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'మన డబ్బులు -మన లెక్కలు'పై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలో వెలుగు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంఘమిత్రల సమావేశం శనివారం జరిగింది. ప్రాజెక్ట్ కార్యకలాపాల పురోగతిపై వీఓఏ స్థాయిలో సమీక్ష నిర్వహించగా, ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఏ పీడీ శోభన్‌బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరికీ 'మన డబ్బులు మన లెక్కలు' పై పూర్తి అవగాహన కల్పించాలని సంఘమిత్రలను సూచించారు.సభ్యుల లావాదేవీలు యాప్ ద్వారా సులభంగా చూడగల విధంగా సేవలు అందించాలన్నారు.ప్రాజెక్ట్ పురోగతిలో భాగంగా మొబైల్ బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజ్, ఉన్నతి, స్త్రీనిధి, ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ కింద వ్యక్తిగత రుణాలు, జెండర్ అవగాహన, రైతు మహిళా ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం వంటి కార్యకలాపాలను సమీక్షించారు.సంఘాలలో నగదు లావాదేవీలు పూర్తిగా నిలిపివేసి, డిజిటల్ లావాదేవీలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తిరుపతి రూరల్ మహిళా సమాఖ్య జిల్లా స్థాయిలో ఆదర్శంగా నిలవాలంటే సంఘమిత్రలందరూ కృషి చేయాలని పీడీ శోభన్‌బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎపియం నాగేశ్వరరావు, దుర్వాసులు నాయుడు, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు మోహన్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి విజయం పట్ల సంబరాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం పట్ల భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో సంబరాలు చేసుకున్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో గెలిచిన సందర్భంగా చంద్రగిరి బస్టాండ్ సమీపంలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోడీ అభివృద్ధి ఫలాలు గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడం బీహార్ నందు డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని ప్రజలు కోరి అఖండ మెజార్టీతో గెలిపించడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ కాకి మాను ముని రాజ్ అధ్యతన జరిగింది. భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్య యాదవ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్ముల లక్ష్మమ్మ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిలు శశి కుమార్, ఇందుశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీతం దొరస్వామి, పుష్పలత, చంద్రకళ, బుజ్జమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయితీ సర్పంచ్ లకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం ఉదయం పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచ్లకు వారి గ్రామాలలో ఏ విధమైనటువంటి కార్యక్రమాలను చేపట్టాలి, ఏ విధంగా చేపట్టాలి,అనే విషయంపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి,పరిపాలన అధికారి ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని మురికి ప్రదేశాలలో డిడిటి పౌడరు బ్లీచింగ్ పౌడర్లు చల్లాలని, గ్రామాలలో రోడ్లకు మరమ్మతులు చేయాలని, విద్యుత్ శాఖ వారి సహకారంతో వీధి దీపాలను, కరెంటు స్తంభాలను తక్షణ చర్యలుగా మరమ్మతులు జరిపించాలని తెలియజేశారు.

బాలల దినోత్సవంలో విద్యార్థినికి సైకిల్ అందజేత

విశాలాంధ్ర-సత్యవేడు: తిరుపతిలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ చేతుల మీదుగా సత్యవేడు మండలం ఇరుగుళం పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థి అను సైకిల్ అందుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన పాఠశాల విద్యార్థులకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ ఈ సైకిళ్లను వితరణ చేశారు.ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులందరికీ జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ సైకిల్స్ పంపిణీ చేశారు.ఈ క్రమంలో డిఇఓ చేతుల మీదుగా సైకిల్ అందుకున్న విద్యార్థి అనును ఇరుగుళం ఉపాధ్యాయులు అభినందించారు.శనివారం ఇరుగుళం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో హెచ్‌ఎం చినబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు పలువురు విద్యార్థి అనును అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్‌ఎం చినబాబు మాట్లాడుతూ బాలల దినోత్సవంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ పేద విద్యార్థులకు సైకిల్స్ వితరణ చేయడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అయితే దీన్ని గుర్తించి విద్యార్థులు అంకితభావంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే పాఠశాలకు కూడా గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్ నాయుడు,ఉపాధ్యాయులు నీలకంఠం, శ్రీదేవి, గోపి, మణి, మేరినళిని, గురుస్వామి, ఉదయ్ కుమార్, మహేష్ బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని, ఇలగనూరు పంచాయతీలో కనపర్తి మార్గంలోని అన్ని గ్రామాల రైతులకు యూరియాను, సచివాలయంలో ఒక ఎకరాకు మొదటి విడత మూడు బస్తాల చొప్పున, నారా చంద్రబాబునాయుడు గారు కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకాళహస్తిని యోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి సూచనల మేరకు రైతులకు యూరియాను శనివారం పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు గాలి మురళీ నాయుడు మాట్లాడుతూ సచివాలయంలో కార్డుల పంపిణీ ఆన్లైన్లో నమోదు కార్యక్రమం ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. దీంతో అధికారుల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి ఆన్లైన్ సమస్య ఉన్నందున ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు అంచలంచెలుగా యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకుంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు నాయుడు, వ ట్టికుండల మునిరత్నం నాయుడు, తెలుగు యువత నాయకులు మద్దినేని సురేష్ నాయుడు, అంకయ్య, రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్య బృందం దాతృత్వం

విశాలాంధ్ర-పిచ్చాటూరు: కేవీబి పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం పాదరక్షలు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకుంది.శనివారం పిచ్చాటూరు పీ హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ధనుష్, మిత్రులు ఆధ్వర్యంలో వైద్య బృందం కేవీబి పురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ ధనుష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత పౌరులని.. వారు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వైద్యాధికారి డాక్టర్ ధనంజయిలు, సీహెచ్‌ఓ శివయ్య, పిచ్చాటూరు వైద్య బృందం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పుత్తూరు పరిధిలోని బాలికల ఉన్నత పాఠ శాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహల నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో ఇంచార్జి సిడిపిఓ పి. సంధ్య మాట్లాడుతూ పిల్లలు బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు వివరించారు. బాల్యవివాహాలు చేయడం, బాల్యవివాహాలు ప్రోత్సహించడం చట్ట విరుధం అన్న విషయం పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలు బాల్య వివాహం చేయాలి అంటే తప్పకుండా ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలి అన్ని తెలిపారు. మహిళా పోలీసు మాట్లాడుతూ పిల్లలకు హెల్ప్ లైన్ నెంబర్స్ పైన అవగాహన కల్పించారు. తరువాత పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది పైన కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏ.భువనేశ్వరి, పాఠశాల ఉపాధ్యా యులు, మహిళా పోలీసు రెడ్డి లీలా సాయి, అంగన్వాడి కార్యకర్తలు పిల్లలు పాల్గొన్నారు.

గౌడ వైన్స్‌కు తాత్కాలిక అడ్డుకట్ట

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ప్రారంభించాల్సిన గౌడ వైన్స్‌కు అడ్డంకులు ఏర్పడాయి. ప్రజల అభ్యంతరాల నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ వాసుదేవ చౌదరి ఆదేశాలతో తాత్కాలిక అనుమతులు నిలిపివేశారు. లైసెన్స్ ఉన్నప్పటికీ తక్షణ ప్రారంభం సాధ్యంకాలేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల భద్రతా అంశాలను దృష్టిలో ఉంచుకుంటూ, సంబంధిత శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

నేడు నూతన పాలకమండలి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలం అరణ్యం కండ్రిగ పంచాయతీ కైలాస కోనలో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ కైలాసనాదేశ్వర స్వామి వారి దేవస్థాన పాలకమండలి నూతన కమిటి ఆత్మీయ సమావేశం నేడు ఉదయం 10:00 గంటలకు జరుగు ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మరియు మాజీ ఎమ్మెల్యే హేమలత ముఖ్య అతిదిలుగా పాల్గొనే ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజక వర్గం మరియు 7 మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని అనుబంధ కమిటీ సభ్యులు, ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నాము.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-తడ: వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తడ ఎస్సై కొండప నాయుడు హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ వాహన దారులు మద్యం తాగి వాహనాల నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినిత్యం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని ఈ తనిఖీలలో 9 మంది పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 90000 రూపాయలు జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే తరహాలో ప్రతినిత్యం వాహన తనిఖీలను ముమ్మరం చేసి మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి ఆగడాలను అరికడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ చూపండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం చేనేత జాయింట్ డైరెక్టర్ జి.రాజారావును కలసిన డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగారాజు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మంగళగిరి జనసేన ఇంచార్జి, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా భాధ్యతలు నిర్వాహిస్తున్నారు. శనివారం సాయంత్రం గుత్తి త్యాగరాజు, జనసేన కార్యాలయం లో కలిసి రాష్ట్ర రాష్ట్రంలో వైద్య వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ సేవల బలోపేతం, ప్రజలకు అందుబాటు వైద్యం అందించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. అదే విధంగా, చేనేత రంగం పురోగతి, వృత్తి పరిరక్షణ, చేనేత కార్మికుల సంక్షేమంపై చేనేత జవులి శాఖా జాయింట్ డైరెక్టర్ గుత్తి రాజారావుతో దేవాంగ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చేనేతకు కావలసిన ప్రభుత్వ మద్దతు, సబ్సిడీలు, మార్కెట్ విస్తరణ, కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. పేదల ఆరోగ్య సేవలు, చేనేత కార్మికుల సంక్షేమంరెండింటిపై దృష్టి పెట్టిన ఈ సమావేశాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించబడినవని త్యాగరాజు తెలిపారు. దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మన్నెముద్దు శ్రీనివాసులు, నాప కుమారస్వామి పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రంలో యూరియా పంపిణీ పర్యవేక్షణ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం బ్రహ్మణపట్టు, కొత్తూరు రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీపై అధికారులు శనివారం పర్యవేక్షణ నిర్వహించారు. రైతులకు ఎరువు సమయానికి, పారదర్శకంగా అందుతున్నదా, స్టాక్ వివరాలు సకాలంలో నమోదు చేస్తున్నారో లేదో పరిశీలించారు. పర్యవేక్షణలో భాగంగా రైతులతో ఏఓ ఏవి సుబ్బారావు మాట్లాడుతూ యూరియా పంపిణీ ప్రక్రియలో ఏవైనా లోపాలు ఉన్నా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లంగుంట పీఏసీఎస్ చైర్మన్ మధుశేఖర్, స్థానిక రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న ముగ్గురు గిరిజన బాల, బాలికలకు ఉచిత సైకిళ్లను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబాబు చేతుల మీదుగా శనివారం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు గొప్ప సహాయంగా నిలుస్తాయని విద్య అందరికీ చేరేలా దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని, ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిరోజూ బడికి హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలని సూచించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొంటూ, విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. చినబాబు ద్వారా అందిన ఈ సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శభాపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని తరిమికొడదాం: డాక్టర్ తేజ

విశాలాంధ్ర-రేణిగుంట: కుష్టు వ్యాధిని తరిమికొడతామని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్విని శనివారం తెలియజేశారు. కుష్టి వ్యాధి సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఆశ, మగ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. డి.పి.ఎం.ఓ. ముని సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాధిపై ఇంటింటికి వెళ్ళినప్పుడు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్వైజర్లు కామరాజు, శివశంకర్, అనురాధ, పుష్పలత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా లెప్రసీ డిటెక్షన్ క్యాన్సర్ 20 25 వైద్య సిబ్బందికి ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డెప్ప మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమం ఈ నెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కుష్టు వ్యాధి అనేది మైకో బాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుంది . ఈ క్రిమి తుమ్ముడం వలన దగ్గడం వలన ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడునుంచి ఐదు సంవత్సరాలు పట్టవచ్చును చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు , పొడలు, లావుగా మారిన లేదా నొప్పితో కూడిన నరములు, కాళ్లు లేదా చేతుల కండరాలతో బలహీనత, చేతులు పాదాలు నర్మలలో తిమ్మిర్లుగా అనిపించడం, నొప్పిగాఅనిపించని చేతులలో పాదాలలో ఉండడం చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, చర్మంపై లేదా చెవిపై బుడిపెలు ఉండడం కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం వంటి లక్షణాలు సర్వే సమయంలో ఏ ఒక్కరికి కనబడనా రెఫరల్ స్లిప్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని డాక్టర్ రెడ్డెప్ప వివరించారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రెడ్డెప్ప, సూపర్వైజర్ చిన్నమ్మ, మెయిల్ హెల్త్ అసిస్టెంట్ మణిరత్నం, ఎంఎల్హెచ్పిలు ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే కార్తీక వన భోజనాలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి మరియు పలమనేరు తాలూకా ఏపీఎన్జీఓ అసోసియేషన్ సంయుక్తంగా ఆదివారం రోజు గంగవరం మండలం మామడుగు గ్రామం గజారామం ఫారెస్ట్ నర్సరీ నందు 7వ కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.ఎల్.నరసింహులు, ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు తెలిపారు. హాజరయ్యే వారి సౌకర్యం కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉసిరి వనంలో వనభోజనం తో పాటు మహిళలు మరియు పిల్లల కోసం ఆటలపోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ కార్యదర్శి నారాయణ, ఎన్జీఓ కార్యదర్శి జయమ్మ పాల్గొన్నారు.

పరిశుభ్ర పలమనేరు సంకల్పానికి కట్టుబడాలి

వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-పలమనేరు: పరిశుభ్ర పలమనేరు సాధించే సంకల్పానికి నియోజకవర్గ ప్రజలందరూ కట్టుబడి ఉందామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు మరియు ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించటానికి సహకరించాలన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వి.రమణారెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు, కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, బీఆర్సి కుమార్, టీడీపీ నాయకులు ఆర్ బి సి కుట్టి, ఖాజా, లోకేష్, చిన్ని, రమేష్, సుదర్శన్ బాలాజీ, భాస్కర్, వెంకటరమణ, మహిళా నాయకురాళ్లు ప్రమీలమ్మ, మురాదు లతో పాటు పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, సీతారామయ్య, నారాయణ తదితరులున్నారు.

పార్టీ అభివృద్ధికి సైనికుడుగా కృషి చేస్తా

కొటాల క్లస్టర్ ఇంచార్జి పోతల ప్రవీణ్

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ నా ఊపిరని పార్టీ అభివృద్ధికి ఓ సైనికుడుగా కృషి చేస్తానని కొటాల క్లస్టర్ ఇన్చార్జిగా ప్రమాణస్వీకారం చేసిన పోతల ప్రవీణ్ తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. తెలుగుదేశం పార్టీకి బలం బలగం కార్యకర్తలని యువత తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం లాంటివారని శాసనసభ్యులు నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని గత వైసిపి పాలకులు భూకబ్జాలతో, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలను కొనసాగించారని గత వైసిపి పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు రఘునాథ రెడ్డి చేయని అరాచకం, దౌర్జన్యం, దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదని నాని తీవ్రంగా విమర్శించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈరోజుటి వరకు నా సొంత పనులపై మన అధినాయకుడిని కానీ యువ నాయకుడిని కానీ కలవలేదని ప్రజా సమస్యలపైనే వెళ్లినట్లు ఎమ్మెల్యే నాని అన్నారు. పార్టీ కోసం కష్టంచే పని చేసిన వారికి తప్పకుండా ఫలితం ఉంటుందని దానికి నేనే నిదర్శనమని పోతల ప్రవీణ్ తెలిపారు. నాపై విశ్వాసంతో ఈ పదవి ఇచ్చినా పులివర్తి నానికి పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం - ఆత్మగౌరవం కోసం..

18న మండల కార్యాలయాల వద్ద ఆందోళనలు

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను నిరసిస్తూ... సామాజిక న్యాయం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం నవం బర్ 18న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు నిచ్చారు. అందులో భాగంగా తిరుపతి జిల్లాలోని అన్ని మండల కేంద్రా లలో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, కుల, మత వివక్షత తారాస్థాయికి చేరిందని తెలిపారు. ఈ అణచివేత ధోరణిని ప్రతిఘటించి... సామాజిక న్యాయం కోసం ఐక్య పోరా టాలు అవసరమన్నారు. జనగణనలో కులగణన నిర్వహించాలన్నారు పునరుద్ఘ టించారు "ఆంధ్రప్రదేశ్లో కులగణన జరిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రాజకీయ, సామాజిక హక్కులను కాపాడాలి. స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి" అని చెప్పారు.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా నివేదిక ప్రకారం దేశంలో నేరాల సంఖ్య పెరుగుతోందని... ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై, మహిళలపై హింసాత్మక ఘటనలు అధికమయ్యాయని పి. మురళి పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అమలు సమస్యలను విస్మరించడం వల్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని పత్రికా ప్రకటన ద్వారా తెలియచేశారు.

ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు మాత్రమే వినియోగించండి

- బహిరంగ మల విసర్జన చేస్తే అంటు వ్యాధులు వచ్చే అవకాశం

- ఈ. ఎస్. ఐ.లో స్వచ్ఛ ఆంధ్ర -కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. శ్యాంబాబు

విశాలాంధ్ర- తిరుపతి : ప్రతి ఒక్కరూ బహిరంగ మల విసర్జన చేయకుండా వ్యక్తి గత మరుగుదొడ్లు మాత్రమే వాడటం ద్వారా అంటు వ్యాధులు రాకుండా అరి కట్టిన వారవుతారని తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్. సి రోడ్ లోని ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి లో శనివారం" స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర "లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన చేస్తే అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని,అలా చేయకుండా ప్రతి ఒక్కరిలో పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది, డాక్టర్స్ తో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి ఆర్. ఎం. ఓ. డాక్టర్ . ప్రసాద్,స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ డాక్టర్ లు యు. వెంకయ్య, ఏ. ఎన్. ఎస్. సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : పూణేకు చెందిన పినాకిల్ మొబిలిటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.74.24 లక్షల విలువైన విద్యుత్ బస్సును శనివారం టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదుట బస్సు తాళాలను డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ట్రాన్స్ పోర్ట్ డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

వ్యక్తిగత, సామాజిక శుభ్రతతోనే ఆరోగ్యం

- మేయర్ ఎస్.అముద

విశాలాంధ్ర -చిత్తూరు : వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారానే రోగాలను అరికట్టి, ఆరోగ్యవంతమైన జీవనం సాగించగలమని మేయర్ అముద చెప్పారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో 7వ వార్డులో కేశవరెడ్డి పాఠశాలలో వ్యక్తిగత సామాజిక శుభ్రతపై అవగాహన కార్యక్రమం, చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన మూత్రశాలలు ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో లోకేష్ పాల్గొన్నారు. కేశవరెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది వ్యక్తిగత శుభ్రత, సామాజిక శుభ్రతపై అవగాహన కల్పించారు. యుక్త వయసు బాలికలు రుతుక్రమం సమయంలో తీసుకోవలసిన శుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించి, విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సామాజిక శు భ్రత అంశంలో భాగంగా బహిరంగ మూత్ర విసర్జన నియంత్రించడంలో భాగంగా చిత్తూరు ఆర్టీసీ బస్టాండు వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూత్రశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ మూత్ర విసర్జన వల్ల కలిగే నష్టాలను, వ్యక్తిగత, సామాజిక శుభ్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెండవడిపో మేనేజర్ రూపశ్రీ, కేశవరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ ముకూబ్, ఉపాధ్యాయులు, నగర పాలక అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నగరపాలక సంస్థలోని అన్ని వార్డుల్లో నిర్వహించారు. పాఠశాలలు, జన సమర్థ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

సామజిక న్యాయం... ఆత్మ గౌరవం కోసం 18న సిపిఐ ధర్నాను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య పిలుపు

విశాలాంధ్ర- తిరుపతి : సామాజిక న్యాయం సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం 18 న సిపిఐ ఆధ్వర్యంలో వెంకటగిరి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు శనివారం స్థానిక కాసిపేట సెంటర్ ఏరియాలో వెంకటగిరి నియోజకవర్గ ముఖ్యుల సమావేశం డి.శివ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ సిపిఐ బాధ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ మోదీ అధికారం లోకి వచ్చిన తదుపరి 11 ఏళ్ల కాలం లో దళిత, గిరిజన, మహిళా,మైనార్టీ, బడుగు బలహీన వర్గాల పై దాడులు మితిమీరి పోతున్నాయని దేశం లో మతోన్మాద పాలన కొనసాగుతుందని తీవ్రంగా విమర్శించారు . అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగి పోతున్నాయని పేర్కొన్నారు . ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార కనుసన్నల్లో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని ప్రశ్నించే వారిపైన మతోన్మాదులు దాడులుకు హత్యలకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. గిరిజనుల పొట్ట కొట్టేలా అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారని ఈ విధానాలు సమాజానికి దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయని పేర్కొన్నారు రాష్ట్రంలో దాదాపు 143 వెనకబడిన కులాలు ఉన్నాయని తెలిపారు స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని వివరించారు తెలంగాణలో చేపట్టిన విధంగా రాష్ట్రంలోనూ జన గణనలో కుల గణన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్ల కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు లౌకిక వ్యవస్థను కాపాడేందుకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సామాజిక న్యాయం ఆత్మ గౌరవం సామాజిక హక్కుల కోసం వెంకటగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ధర్నా లో ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పి.బాలకృష్ణ వెంకటగిరి పట్టణ కార్యదర్శి దక్కిలి శివ రూరల్ మండల కార్యదర్శి ఎస్వీ నర్సింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కచేపల్లి అంకయ్య వీధి వ్యాపారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం మునేంద్ర ఏ ఐ వై ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏ సాయి కుమార్ , ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి పర్యటన చేయాలి

- డిఆర్ఓ కె. మోహన్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి బుధ, గురువారాల్లో హెచ్ఓడి ల తో కలసి మండల కార్యాలయాల క్షేత్ర స్థాయి పర్యటిన చేయాలని డిఆర్ఓ కె. మోహన్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర అంశాల పై శనివారం జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులతో డిఆర్ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాడిఆర్ఓమాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి వారం మండల ప్రత్యేక అధికారులు సందర్శించాల్సిన ఒక సంస్థ పాఠశాలలు,హాస్టళ్లు , పి హెచ్ సి, సచివాలయం వంటి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలన్నారు. ప్రతి మంగళవారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి బుధవారం లేదా గురువారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పేర్కొన్న సంస్థను సందర్శించి, ప్రతి గురువారం సాయంత్రం ముందు స్ప్రెడ్షీట్ను తయారుచేసి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని తెలిపారు.సందర్శన సమయంలో ఏవైనా లోపాలను గుర్తిస్తే, సంబంధిత మండల ప్రత్యేక అధికారి ప్రతిపాదనలను సంబంధిత జిల్లా అధికారులకు తెలపాలన్నారు. మండల స్థాయి గ్రీవెన్స్ ల పరిష్కారం పై దృష్టి సారించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు ఖచ్చితమైన నాణ్యమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.